# అపరాధం!

శ్రీ నండూరి ఈశ్వరం

జగదీశ చంద్రుని రెండవ భార్య విమల కొంచెం అందగత్తె. మూఢాచార వాతావరణంలో చిన్నతనంనుంచీ పెరిగిన దోషంవల్ల ఆమె మెదడులో కొంచెం చాదస్తముంది. ఆమె హృదయంలో కొన్ని పవిత్ర స్వాప్నిక భావాలు చివురెత్తినా వాతావరణ దోషంవల్ల వాడిపోయినాయి.

ధనవంతుడనీ అతని గృహిణిగా సకల సంపత్సౌభాగ్యాలను కుమార్తె అనుభవించగలదనీ చాలా చాలా యోచించి తారాబల చంద్రబలాలు విచారించి పెద్దలచే సుముహూర్తము నిశ్చయించి— బత్తి ఖర్చులకుగాను పుచ్చుకున్న రెండు వేల రూపాయల మింజుమలే వంద ఖర్చుపెట్టి— పదునాలుగేండ్ల విమలను నపుంసకాగ్రగణ్యా నవకోటి మన్మథసమాన శ్రీ శ్రీ శ్రీ జగదీశ చంద్రునకిచ్చి "తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ..." అనిపించారు.



వ్యాసకర్త

కాపురానికివచ్చిన ఈ అయిదు వత్సరాలలో నూ విమలకు సంసారసుఖం లేశమయినా లేదు. కాని ఆలోటును శృంగార పద్య సహస్రాలతో పూర్తిచేశేవాడు రిటైర్డు డివిజనల్ ఆఫీసరు శ్రీ జగదీశ చంద్రుడు! గడచిన రెండు సంవత్సరాలనుంచీ విమలకు ఏదో తెలీని ఆరాటమూ బాధా ఆవేదనా కలిగేవి. కాని ఆ యభిప్రాయాలను అణచుకుంటూ మహాద్రోహం చేస్తున్నానేమో అని తనను తాను తిట్టుకుంటూ యేమీ తోచక లోలోననే కుమిలిపోతూ వుండేది. ఏమిచేస్తుంది? అమాయిక! అబల!! భావదాస్యం చేస్తోంది. తాను అపరాధి ననుకుంటూ కాలం గడుపుతోంది. ఆ దుర్భరయాతన... ఎలా? ఆ పరిమళ ప్రసవం వాసనచూచి సంతసించి సంతసింప జేసేవారెవరూ లేక ఆ నిర్జనాటవిలో నిరర్థకంగా వాడి రాలి పోవలసిందేనా? గత్యంతరం లేదూ?

ఈ బాధకు తోడు విమల మరో బాధ పడుతోంది. అది జగదీశ చంద్రుడే కల్పిస్తున్నాడు. విమల కూర్చుంటే అపరాధం! నిలుచుంటే నీతిమాలిన పని! 'నారాయణా' అంటే బూతుమాట!! వాకిలిచూస్తే వ్యభిచారి!

పగలూ రాత్రులూ కాపలా కాశేవాడు. కఠోరంగా మందలించేవాడు. నపురుషత్వ మంతా. చూడూ శృంగార తకాలూ ఛించి పద్యాల అర్థాలూ

చదివి చెప్పేవాడు. ఇలానే గడుస్తుంది కాలమంతా. అభిమానంతో కృంగిపోతూ తనహేయ జీవితాన్ని తలుచుకొని దుర పిల్లుతూ; ముండ్లలోని గులాబి పువ్వులా వుంటోంది.

ఒకరోజున జగదీశ చంద్రుడు కూరగాయలు కొనటానికి బజారుకు వెళ్ళాడు. చిరంకాలంగా పంజరంలోవుంటూ స్వేచ్ఛను ఆశిస్తూ నిర్బంధానికి అలవాటుపడి ఆకస్మికావకాశం కలిగి వుండలేక పోలేక అలమటిస్తూన్న పక్షిలా గుమ్మంలో నిలుచుంది విమల.

బజారువెంట పోయేవాలని చూస్తో వాళ్ళ స్వేచ్ఛకు అసూయ పడుతూ గుమ్మంలో నుంచునే వుంది విమల. ఎప్పుడు వచ్చాడో రౌద్రమూర్తి జగదీశుడు "పదవే యింట్లోంకి" అని గదిమాడు. గుండె బరువెక్కి నిట్టూరుస్తూ వెళ్లింది విమల.

కూరగాయలు తెచ్చిన కూలీవానికి డబ్బులిచ్చి తలుపులు బిడాయించి చింత బరికెలతో విమలకు భరతశాస్త్రం నేర్పాడు. ఆ దెబ్బలతో వారం రోజులు లేవలేదు విమల.

ఎనిమిదో రోజున లేచి యిల్లలికి అలుకుగుడ్డ పెరటి గోడదగ్గిర పారవేసి రావటానికి వెళ్ళింది. అచటనే మావిమీద కూర్చున్న పిట్టల జంటను చూస్తూ నిలుచుంది. ఈ వారం రోజులలో ఆమె భావాలుచాలా విచిత్ర మార్పులు పొందినాయి.


చింతబరికె చేతబుచ్చుకొని వస్తున్నాడు కాలానలమహాభీలమూర్తి మాస్టర్ జగదీశ్. దగ్గిరకు రానిచ్చి ఒక్క తన్ను తన్నిండి విమల. మామిడిచెట్టు మొదటికి కొట్టుకున్నాడు. బుర్ర గిర్రున తిరిగింది.

ఆనాటినుంచి ఈనాటివరకూ యింటి పెత్తనం విమలదే. భోంచేసిన వెంటనే దొడ్డి పందిట్లో మంచంవేసుకుని హరినామస్మరణ చేసుకుంటూ పడుకుంటూ లేస్తూ దగ్గుతూ రొప్పుతూ వుంటాడు జగదీశ చంద్రుడు.

రతీదేవిలా సర్వాభరణ భూషితయై స్మరనామస్మరణచేస్తూ కులుకుతూ పలుకుతూ వుంటుంది విమల! జగదీశ చంద్రుడు విమలకు ఇచ్చిన కష్టాలకు ఇది అపరాధం!

*SALE! SALE! SALE*

**Reduced Sale Price Rs. 5-12-0**



జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 54

పూర్వపు ధర రు 11-8-0. ఇప్పటి ధర రు 5-12-0. స్విజర్లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్క నిమిషమైనను తేడాలేక కాలం సరిగా చూపును. ఇండియా అంతటను అనేకవేలు యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింత తక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 54, రు 5-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**WESTERN SWISS WATCH CO.,**
**Direct Importers. Post Box No. 68, Madras.**